
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 మే 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సచివాలయంలో జెసి తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు :సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని, భూములు రీ సర్వే వేగంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ కుర్మా నాథ్ సిబ్బంది, అధికారులను ఆదేశించారు. రెండో సచివాలయం కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగన్ అన్న కాలనీలు నిర్మాణ పనులు వేగంగా చేయాలన్నారు. మండలంలోని చేవూరు, ఏలూరు పాడు, మాచర్ల గ్రామంలో జగనన్న కాలనీలు నిర్మాణంలో ఉన్నాయి. జగనన్న గృహాలన్నీ వేగంగా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. మండలంలో భూ సమస్యలు లేకుండా రీ సర్వే పనులు తొందరగా పూర్తి చేయాలన్నారు. ఎం డి ఒ శ్రీనివాసులు రెడ్డి, తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్, విఆర్వోలు హరిబాబు, మాల కొండయ్య, సెక్రటరీ అనూష ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న జెసి

'వైసిపి'లో తీన్మార్ 'రాజీ'కీయం..!

వైసిపిలో తీన్మార్ రాజకీయం సాగుతోంది. ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి కేంద్రంగా వైసిపిలో అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నాయి. తాజాగా ఆత్మకూరు ప్రాంతానికి చెందిన బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి కుమారుడు, మాజీ ఎంఎల్‌సి, జెడ్‌పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి రేపు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. 'ప్రజాశక్తి' రెండురోజుల క్రితమే చెప్పింది. శుక్రవారం తాడేపల్లిలోని సిఎం కార్యాలయంలో వైసిపి కండువ కప్పుకున్నారు. ఉదయగిరిలో తామే ఉంటామని బరిలో దిగేందుకు సిద్ధపడుతోన్న మేకపాటి సోదరులకు కాదని, మెట్టుకూరు ధనంజయరెడ్డి నెల్లూరు నగరంలో ఉదయగిరి నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ తికమక రాజకీయాలతో వైసిపి నేతల్లో అయోమయం నెలకొంది. సిఎం అందరినీ పార్టీలోకి ఆహ్వానించడంతో ఎవరికివారే తామే అభ్యర్థులమనే ముందుకుపోతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

- సిఎం సమక్షంలో పార్టీలో చేరిన 'బొమ్మిరెడ్డి'
- ఉదయగిరి నేతలతో 'మెట్టుకూరు' భేటి
- ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరిలో ఉత్కంఠ


సిఎం సమక్షంలో వైసిపిలో చేరిన బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు వైసిపి నేతలు రాజకీయనేతలు వేగవంతం చేశారు. మూడు నియోజవర్గాల్లో రసవత్తర రాజకీయం సాగుతోంది. ప్రధానంగా వైసిపి స్పీడ్‌గా ఉంది. పికె టీమ్ వ్యూహరచన చేస్తుంది. ఇటీవల ముగ్గురు ఎంఎల్‌ఎలు పార్టీని వీడడంతో దానిని పూడ్చుకోడానికి ఎత్తులు, జిత్తులు చేస్తున్నారు. వెంకటగిరి ఎంఎల్‌ఎ రామనారాయణరెడ్డి పార్టీ నుంచి వెళ్లడంతో ఇక్కడ బలమైన అభ్యర్థి కోసం చూస్తున్నారు. తాత్కాలికంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పటికీ ఆయన అభ్యర్థికాదని ప్రచారం సాగుతోంది. దీంతో ఇక్కడ నుంచి పోటీచేయడానికి నేతలు సిద్ధమవుతున్నారు. ఇదే క్రమంలో ఆత్మకూరు నుంచి మళ్లీ పోటీచేయడానికి సిద్ధంగాఉన్న మేకపాటి విక్రమ్‌రెడ్డి తన బలాన్నీ పెంచుకునే పనిలో ఉన్నారు. ఆనం రామ నారాయణరెడ్డిని ఢీ కొట్టాలంటే అందరినీ కలుపుకుపోడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. అందులో భాగంగా బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిని పార్టీలోకి తీసుకురాడానికి మేకపాటి కుటుంబం కృషిచేసినట్లు తెలుస్తోంది. బొమ్మిరెడ్డి వస్తే వైసిపి విజయం సునాయాసం అవుతోందని వారు భావించినట్లు తెలుస్తోంది.

బొమ్మిరెడ్డి కుటుంబం పార్టీలో చేరితే ఎక్కడొక చోట ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి అవకాశం దక్కుతుందని ఆశగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉదయగిరి నియోజకవర్గం నుంచి మేకపాటి కుటుంబం ఎవరినో ఒకరిని రంగంలోకి దింపాలని చూస్తుంది. అయినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పారని, మేకపాటి కుటుంబం, తమకు హామీ ఇచ్చారని మిగిలిన నేతలు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. సర్దుబాట్లు ఎలా ఉన్నా ఎవరి బాటలో వెళుతున్నారు. మూడు నియోజవర్గాల్లో అసక్తిరాజకీయాలు సాగుతున్నాయి..

'బొమ్మిరెడ్డి' వైసిపిలో చేరిక..!

మాజీ ఎంఎల్‌సి, జెడ్‌పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు వైసిపిలో చేరారు. తాడేపల్లిల్లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయన జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనకు ముఖ్యమంత్రి సాదరస్వాగతం పలికారు. పార్టీ కోసం పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. ఆయన వెంట ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, గూడూరు ఎంఎల్‌ఎ వరప్రసాద్, వెంకటగిరి ఇన్‌ఛార్జ్ రామ్‌కుమార్‌రెడ్డి సిఎం వద్దకు వెళ్లారు. ఆత్మకూరుకు చెందిన రాఘవేంద్రరెడ్డి పార్టీలో చేరితే తనకు ఉపయోగం కావడంతో విక్రమ్‌రెడ్డి వెళ్లారు. వెంకటగిరి టికెట్ ఆశతోఉన్న ఆయనతో అక్కడ టికెట్ ఆశిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెళ్లడం ఆసక్తి కలిగిస్తుంది. రాఘవేంద్రరెడ్డి రాక ఎవరికి ఉపయోగం, ఎవరికి నష్టమో తెలియాలంటే కొంత సమయం ఆగాల్సి ఉంది. ఆయన పార్టీ మారే విషయాన్ని "ప్రజాశక్తి' ముందుగానే చెప్పింది.


నాయకులతో చర్చిస్తున్న మెట్టుకూరు ధనుంజరెడ్డి

'ఉదయగిరి'నేతలతో మెట్టుకూరు..!

ఉదయగిరి కేంద్రంగా ఆసక్తికర రాజకీయాలు సాగుతోన్న వేళ, అక్కడ నుంచి తాను అభ్యరి నేనని చెప్పుకుంటున్న మాజీ డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి ముందుకుపోతున్నారు. 2024లో ఉదయగిరి నియోజకవర్గం నుంచి మేకపాటి కుటుంబం పోటీలో ఉంటుందని తెలుస్తోంది. గత నెలరోజుల నుంచి ఆ కుటుంబంలో చర్చలు సాగుతున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఎవరి రంగంలో ఉంటారనే విషయమై కుటుంబం మల్లగుల్లాలు పడుతోంది. ప్రసుత్తం ఉన్న సమాచారం మేరకు రాజమోహన్‌రెడ్డి చిన్న తమ్ముడు మేకపాటి రాజారెడ్డి పేరు వినిపిస్తోంది. ఆయన అనుచరులు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మెట్టుకూరు ధనంజయరెడ్డి ఉదయగిరి నేతలతో శుక్రవారం నెల్లూరు నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విషయం ఏదైనా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన సమావేశం మేకపాటి అనుచరులకు ఆగ్రహం తెప్పిస్తోంది. మరోవైపు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి నియోజవర్గంలో సభలు ఏర్పాటు చేసి తిరుగుతున్నారు. మూడు నియోజకవర్గాల కేంద్రంగా వైసిపి తీన్మార్ రాజకీయం ఎటు వైపు పోతుందో చూడాలి. అధిష్టానికి కూడా ఇది అయోమయానికి గురిచేస్తుంది. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి దేనికైన పార్టీ సిద్ధమవుతోంది. ఏం జరుగుతుందో చూడాలి...



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ, ప్రజా సంఘాల నాయకులు

రెజ్లర్లపై దాడి అమానుషం

ఐద్వా, ప్రజా సంఘాలు ఖండన

ప్రజాశక్తి -నెల్లూరు

దేశ రాజధానిలో గత 13 రోజులు భారతదేశ రెజ్లింగ్ సమైక్య అధ్యక్షుడు బ్రిజేష్ భూషణ్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న రెజ్లర్లను బుధవారం అర్ధరాత్రి ఢిల్లీ పోలీసులు వారిపై దాడి చేయడం మంచి పద్ధతి కాదని బేటి బచావో ఇదేనా అని ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ ప్రశ్నించారు. రెజ్లర్లు న్యాయబద్ధంగా దీక్ష చేపడుతుంటే వారికి మద్దతుగా విద్యార్థులు ర్యాలీ చేస్తే వారిపై అమానుషంగా దాడి చేసి కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు తెలిపారు. 13 రోజుల నుంచి నిరసన చేస్తుంటే వారికి మద్దతు తెలపాల్సిన క్రికెటర్లు సినీమా వారందరూ మౌనం వహించడం ఏమాత్రం దేశానికి మంచిది కాదని, రెజ్లర్లకు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ తెలిపారు. డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం రమణ మాట్లాడుతూ పథకాలు తీసుకొచ్చిన వారిని నడిరోడ్డుపై అగౌరవపరచడం మంచిది కాదని సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని, లేనిపక్షంలో రెజ్లర్లకు న్యాయం జరిగే వరకు దశల వారీగా జిల్లాలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బమ్మ, పద్మ, ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి నరేంద్ర, డివైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, కండే కోటేశ్వరరావు, ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా కమిటీ సభ్యులు రవూఫ్‌లు పాల్గొన్నారు.

డిపిఒతో ఉద్యోగుల భేటి

ప్రజాశక్తి -నెల్లూరు

నూతనం డిపిఒగా బాధ్యతలు స్వీకరించిన సుస్మితారెడ్డిని శుక్రవారం గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. గ్రామ సచివాలయం సంఘం జిల్లా అధ్యక్షులు షేక్. బషీర్ అహ్మద్ జిల్లాఅసోసియేట్ ప్రెసిడెంట్ . బాబు రావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్నేహలత జిల్లా సంయుక్త కార్యదర్సులు పి. మనోజ్ కుమార్ , పవన్ విజయ్ కుమార్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నయాజ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేంద్ర వెంకటాచల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ వెల్ఫేర్లు ప్రతాప్ తరుణ్ అల్లాబక్షు రేష్మ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాలు సేకరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :భూసార పరీక్షల ద్వారా వ్యవసాయ ఖర్చు తగ్గే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారి యు. గీతాకుమారి తెలిపారు. శుక్రవారం మండలంలోని నరుకూరులో గ్రామ వ్యవసాయ సలహా మండలి కార్యక్రమం జరిగింది. అనంతరం భూసార పరీక్ష-మట్టి నమూనాలను సేకరించారు.గీతాకుమారి మాట్లాడుతూ భూసార పరీక్ష ఆధారముగా ఎరువులు సిఫరసు చేయ వచ్చన్నారు. భూసారా నిర్ధారణ చేసి, రైతులు వేయదలచిన పంటలకు నత్రజని, భాస్వరం, పోటాష్, సూక్ష్మ పోషక ఎరువుల మొతాదును నిర్ణయించాలని సూచిం చాలని ఆమె సూచించారు. అయన వ్యవసాయ సిబ్బందికి సూచించారు. అధిక ఎరువుల వినియోగము వల్ల సంభవించే అనర్ధాల గురించి గీతాకుమారి తెలిపారు. భూసార పరీక్ష-మట్టి నమూనాల సేకరణపై ఎడిఎ రాజ్ కుమార్ రైతులకు, వ్యవసాయ సిబ్బందికి అవగాహన కలిగించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మట్టి నమూనాలు సేకరించిన దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఫారెస్ట్ బీట్ అధికారి దుర్మరణం

ప్రజాశక్తి-సైదాపురం : ఆర్‌టిసి బస్సు బైక్‌ను ఢీకొనడంతో ఫారెస్టు బీట్ అధికారి దుర్మరణం చెందారు. ఈసంఘటన మండలంలోని తుమ్మల తలుపూరు సమీపంలోని రోడ్డు మలుపు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. సుధాకర్ తలుపూరులో పని చూసుకొని తిరిగి బైక్‌పై వస్తుండగా గూడూరు డిపోకు చెందిన బస్సు ఢీ కొంది. దీంతో తీవ్రంగా గాయపడ్డ సుధాకర్‌ను చికిత్స నిమిత్తం పొదలకూరులోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. తరలించగా మతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుని స్వస్థలం నెల్లూరులోని చెముడుగుంట. సుధాకర్ మతదేహాన్ని జిల్లా అటవీ శాఖాధికారి చంద్రశేఖరరెడ్డి, రేంజర్ మాల్యాద్రి సందర్శించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పిడుగుపాటుకు గొర్రెలు మృతి

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని మోపాడులో శుక్రవారం మధ్యాహ్నం పిడుగులు పడ్డాయి. గల్లా నారాయణ అనే రైతుకు సంబంధించి రెండు గొర్రెలు పిడుగు కారణంగా మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ.25 వేల ఉంటుందని బాధితుడు తెలిపారు. . విషయం తెలిసిన వెంటనే మండల పశువైద్యాధికారి డాక్టర్ ఈ చెన్నకేశవులు, విఆర్‌ఒ పూర్ణిమ, పశువైద్య సహాయకుడు అమర్నాథ్ సంఘటన స్థలాన్ని సందర్శించారు.



'ఉపాధి'ని నిర్వీర్యం చేసే కుట్ర

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

ఉపాధి హామీ పథకంలో లొసుగులుపెట్టి, ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్ విమర్శించారు. మండలంలోని అంక భూపాలపురం, లింగపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి కుమార్ మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ముఖ హాజరు ఉండాలని, సమ్మర్ అలవెన్స్ రద్దు చేయాలని, రెండు పూటలా పనిచేయాలని ఇలాంటి విధానాలను పథకంలో సష్టించి, పని నుండి కూలీలను వేరు చేసి, పొమ్మనకుండా పొగపెట్టే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కూలీలందరూ సమైక్యంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలను నిరసించాలని, సమైక్యంగా ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ పర్యటనలో సిఐటియు మండల కార్యదర్శి సాధు చెన్నకేశవులతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్లు బి. మురళి,లక్ష్మీ నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.ఆశీర్వాదం, పి.మహేష్, కెవిపిఎస్ మండల నాయకులు మంగి.సురేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జివిబి కుమార్

పలుచోట్ల కారల్ మార్క్స్ జయంతి


నెల్లూరులో మార్క్స్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

. ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, ఆవాజ్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ రామచంద్ర రెడ్డి సిపిఎం కార్యాలయంలో కార్ల్ మార్క్స్ కి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ "ఇప్పటివరకు ఉన్న అన్ని సమాజాల చరిత్ర వర్గ పోరాటాల చరిత్ర." పెట్టుబడిదారీ విధానం, మునుపటి సామాజిక ఆర్థిక వ్యవస్థల వలె, అంతర్గత ఉద్రిక్తతలను అనివార్యంగా ఉత్పత్తి చేస్తుందన్నారు. అది దాని నాశనానికి దారితీస్తుందని మార్క్స్ వాదించారన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం,వి రమణ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ, ఐద్వా నాయకురాలు పద్మ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. రషీద్, నాయకులు కోటేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ నెల్లూరు నగర్ కార్యదర్శి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : కమ్యూనిస్టు సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స్ రచించిన సిద్ధాంతం కారణంగానే పీడిత జనానికి విముక్తి కలిగిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక కోటారెడ్డి భవన్‌లో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత రూపకర్త కార్ల్ మార్క్స్ 205 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ పార్టీ నాయకులు పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఆర్థిక క్షోభంతో ఇబ్బంది పడుతున్నప్పుడు కార్ల్ మార్క్స్ రచించిన సిద్ధాంతంమే మార్గమని అనేక దేశాలు ఆయన సిద్ధాంతాన్ని పాటించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మన దేశానికి ఆర్థిక సంక్షోభం తలెత్తే ప్రమాదముందన్నారు. కార్ల్ మార్క్స్ ఆశయాలను ముందుకు తీసుకొని పోయేలా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభులు పోకూరి మాలకొండయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద మోహన్, సిపిఐ నాయకులు డి. ఆదినారాయణ, కోటేశ్వరరావు, బాల బ్రహ్మచారి, లక్ష్మీనారాయణ, రవి పాల్గొన్నారు.


కందుకూరులో..

నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన


నిరసన తెలుపుతున్న టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు

తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన జరిగింది. నియోజకవర్గ తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, అధిక సంఖ్యలో యువకులు మహిళలు నిరుద్యోగులు హాజరై మద్దతు తెలిపారు. నిరుద్యోగులను మోసం చేసిన సిఎం జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్, ఉద్యోగాల సంగతి ఏంటి జగన్ అంటూ నినాదాలు చేశారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆశ చూపి, నిరుద్యోగులతో ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక నిలువునా మోసం చేశారని విమర్శించారు. ప్రతి జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల, ప్రతి ఏటా మెగా డీఎస్సీ, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, యువతకు ఉపాధిక అవకాశాలు లాంటి ఎన్నో హామీలను జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని గుర్తు చేశారు. కేవలం వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగాలు తప్ప మిగిలిన పోస్టులను ఎందుకు భర్తీ చేయలేకపోయారని ప్రశ్నించారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్రం చెబుతుంటే, 170 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. కొత్తగా వచ్చిన పరిశ్రమల్లో స్థానిక యువతకు అధికశాతం ఉద్యోగాలు కల్పిస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ వైసీపీ పాలనలో కొత్త పరిశ్రమ ఒక్కటి కూడా రాలేదన్నారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకష్ణ ఉన్నారు.

'టిఆర్ఆర్'లో ముగిసిన ప్రొఫెసర్ల పర్యటన



ప్రజాశక్తి -కందుకూరు

ఈ నెల 4,5 తేదీలో టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాక్ పీర్ బృందం బృందానికి చైర్మన్‌గా ప్రొఫెసర్ మనోహరన్ మావిల, కేలికట్ యూనివర్సిటీ, కేరళ, మెంబర్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ జోసెఫ్ దొరైరాజ్, గాంధీ గ్రామ్ రూరల్ ఇనిస్టిట్యూట్ తమిళనాడు, మెంబర్‌గా డాక్టర్ జి వజన్ అరసు సెయింట్ అలోసియస్ కళాశాల, జబల్పూర్, మధ్యప్రదేశ్ వ్యవహరించారు. కళాశాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఈ బందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ నెల 4వ ఉదయం 9 గంటలకు విద్యార్థుల గౌరవ వందనంతో ఈ పర్యటన ప్రారంభమైంది. అనంతరం నాక్ బందం సభ్యులు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో గత ఐదేళ్లకు సంబంధించిన కార్యక్రమాలన్నింటిని గూర్చి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్ రవికుమార్ కూలంకషంగా వివరించారు. అనంతరం ల్యాబ్‌లను డిపార్ట్‌మెంట్లను సందర్శించి రికార్డులను పరిశీలించి ఆయా విభాగాల్లో జరిగిన కార్యక్రమాలను గూర్చి అడిగి తెలు సుకున్నారు. బోటనీ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన గ్రీన్ ప్రాక్టీసెస్, పుట్టగొడుగుల పెంపకం, ఆక్వాపాండ్ ఆర్గానిక్ ఫార్మింగ్, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు, హైడ్రో ఫోనిక్స్, శాఖీయ ప్రత్యుత్పత్తి వంటి అంశాలను పరిశీలించి అభినందించారు. స్టూడెంట్ సపోర్ట్ సర్వీసులైన ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, జిమ్, లైబ్రరీ వంటి విభాగాలను సందర్శించి ఆయా విభాగాల్లో జరిగిన కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం పూర్వ విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులతోను సమావేశమై వారి సలహాలు సూచనలు సేకరిం చారు. కళాశాల అభివద్ధి కార్యక్రమాలు గూర్చి వారితో చర్చించారు. ప్రస్తుత విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై కళాశాలకు సంబంధించిన వివిధ అంశాలను గూర్చి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కతిక కార్యక్రమాలను తిలకించారు. శుక్రవారం కళాశాలకు విచ్చేసిన నాక్ బందం బుద్ధ పూర్ణిమ సందర్భంగా గౌతమ బుద్ధుని చిత్రపటానికి పూలమాలను అలంకరించి అంజలి ఘటించారు. లేడీస్ వెయిటింగ్ రూమ్, క్యాంటీన్ , సైకిల్ స్టాండ్, సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ మొదలగు వాటిని పరి శీలించారు. మధ్యాహ్నం 4 గంటలకు ఏర్పాటు చేయబడిన ఎగ్జిట్ మీటింగ్ లో తమ రిపోర్టును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. రవికుమార్‌కి అందజేశారు.

నేడు లక్ష్మీనృసింహస్వామి జయంతి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి జయంతోత్సవం నేడు జరగనుంది. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు కొండపై భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. ఎండులు మండుతున్న నేపథ్యంలో ప్రత్యేకంగా టెంట్లు వేయించారు. భక్తులు వెళ్లే మార్గంలో మజ్జిగ, మంచినీరు రస్నా వంటివి సరఫరా చేయనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. జయంతి సందర్భంగా భారీ పోలీస్ బందోబస్త్ ఉంటుంది. కొండపై భక్తులకు అన్నదానాన్ని ముళ్లపాటి మాల్యాద్రి లక్ష్మీనరశింహం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు గాను రూ. 3 లక్షలు ఆల యానికి చెల్లించారు. ఇంకా ఉదయం నుంచి పులిహోర, మజ్జిగ, దద్దోజనం, స్వీటు పంపిణీ చేయనున్నారు. శనివారం రాత్రికి కొండ కింద గ్రామోత్సవం నిర్వహించనున్నారు.



'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -నెల్లూరు : సర్వేపల్లి నియోజక వర్గంలోని ముత్తుకూరు మండలం కష్ణపట్నం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఇంటింటికి తిరిగారు. ఆయనకు గ్రామస్తులు మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. , ప్రజా ప్రతినిధులు. కోలాహలంగా కేరింతలతో కదం తొక్కిన యువత.ఆయన వెంట నడిచారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ది పత్రాలను అంది స్తూ, ప్రజలతో కలిసి ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా అందు తున్నాయో తెలుసుకున్నారు.


కృష్ణపట్నంలో జరిగిన మంత్రి గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

నగరంలోని 11వ డివిజన్ చెరుకుతోట, అర్బన్ హెల్త్ సెంటర్ చుట్టుపక్కల తదితర ప్రాంతాలలో నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం 113వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. ఎవరైతే చిన్న చిన్న ఇబ్బందుల వాళ్ళ సంక్షేమ పథకాలు కోల్పోయారో అలాంటి వారిని గుర్తించి అర్హులైనవారందరికీ పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చర్యలు తీసకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గోతం అరుణ వైసీపీ నాయకులు గోతం.బాలకష్ణ,పి.షాకేష్ రెడ్డి, సిహెచ్.కొండయ్య ఆవుల.శ్రీనివాసులు, శ్రీను, సులోచన, సుకుమార్, కష్ణ,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నెల్లూరు నగరంలో...

కళ్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక జనార్ధన స్వామి ఆలయ నూతన కళ్యాణ మండపాన్ని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి దాతలు కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎంతో కాలంగా నిర్మాణం పెండింగ్లో ఉండగా ప్రముక న్యాయవాది శ్రీరామగిరి సుబ్బారావు పేరుమీద వారి కుటుంబ సభ్యులు కళ్యాణ మండపం నిర్మించడానికి దాతలగా వ్యవహరించారు. కళ్యాణ మండప ప్రారంభోత్సవ కార్యక్రమాలు జనార్ధన స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందంతో పాటు శ్రీరామగిరి సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



లక్ష పని దినాలే లక్ష్యం

ప్రజాశక్తి-ఉదయగిరి



జిల్లాలో ఇప్పటికే 83 వేల పని దినాలు కల్పిస్తున్నామని లక్ష మందికి పని దినాలు కల్పించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని అసిస్టెంట్ డ్వామా ఎపిడి, అదనపు బాధ్యతల మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ.నిర్మలదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులు ఆర్టికల్చర్ పంటలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో 700 ఎకరాలు రైతులు నచ్చిన పంట తోటలను వేసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందులో భాగంగా పంట వేసుకునేందుకు సిద్ధంగా ఉన్న రైతు వివరాలను ఎన్ఆర్‌జిఎస్ ద్వారా సేకరిస్తున్నామన్నారు. ముఖ్యంగా రైతులు పండ్ల పంటలు ఎంపిక చేసేటప్పుడు మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేపించుకోవాలన్నారు. లేకుండా పంట తోటలో వేసుకుంటే భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని ఈ విషయాన్ని మండల రైతులు గుర్తుంచుకోవాలన్నారు. కలిగిరిలో డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేస్తున్నారని తెలిపారు. అలాగే రైతులకు నచ్చిన పండ్ల సాగులు చేసుకునేందుకు ముందుకు రావాలని ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని చదివి నిజం చేసుకోవాలన్నారు. అనంతరం కొండాయపాలెంలో పండ్ల తోటను దాసరిపల్లిలో అమృత సర్ పథకంను పరిశీలించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ ఫీల్డ్ ఆఫీసర్ ఖాదర్ వలీ, ఇన్‌ఛార్జి ఎపిఒ శ్రీనివాసులు, సిబ్బందికి రైతులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్



పని వేళల్లో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలో కరటంపాడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న వర్క్ ఐడి. - 937541 - ఎంఐ బ్యాంకు పనిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు వేతనం రోజువారి కూలీ 272 వచ్చే విధంగా ప్రభుత్వం నిర్ధేశించిన కొలతలు ప్రకారం పని చేసి వేతనం పొందాలని కోరారు. పనివేళలో కచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. వందరోజుల పనిని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వేసవికాలంలో మంచినీరు, ఆహారం, ప్రథమ చికిత్స, కూలీలు సేద తీర్చుకునేందుకు టెంట్‌ను పరిశీలించి కూలీలను అభినందించారు. పనిలో నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. పని కోరిన ప్రతి కుటుంబానికి పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. ఆయనవెంట డ్రామా సిబ్బంది, బి.మధు, ఫీల్డ్ అసిస్టెంట్ వై.బాబు, ఉపాధి కూలీలు మేట్స్ పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో సిఎంకు సుస్థిర స్థానం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



రాష్ట్ర ప్రజల గుండెల్లో తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లేబూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లేబూరు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ శ్రీకారం చేయగానే అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పేరుగాంచారన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుడికి నేరుగా ఖాతాలో నగదు జమయ్యే విధంగా చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఏ క్షణంలో ఎన్నికలు పెట్టిన మళ్లీ రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకుంటారని ధీమా వ్యక్త పరిచారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్‌యాదవ్, యువనేత దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, గుణపాటి సురేష్ రెడ్డి, బట్టేపాటి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి, పలు గ్రామాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

1వ తరగతికి ఉచిత ప్రవేశాలు



ప్రజాశక్తి-ఉదయగిరి

అన్ని ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతికి ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఇఒ షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్12(1) అనుసరించి ఉచిత నిర్బంధ విద్యలో భాగంగా 2023-24 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25శాతం ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 01-06-2023 నాటికి ఐదు సంవత్సరాలు వయస్సు నిండిన అభ్యర్థులు ఒకటవ తరగతిలో ప్రవేశానికి అర్హులని అధికారం వెనుకబడిన వర్గాల పిల్లలకు ఈ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో రిజర్వ్ చేయబడతాయన్నారు. 6వ తేదీ నుండి 15 వరకు ప్రయివేట్ పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను ఎంఇఒ కార్యాలయం, గ్రామ,వార్డు సచివాలయ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ www.cse.ap.gov.in/PJE ద్వారా సమర్పించవచ్చన్నారు.

గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు శుక్రవారం లైబ్రేరియన్ ఇన్‌చార్జి శ్రీనివాసరాజు ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ నుండి జూన్ 11 వరకు 35 రోజులపాటు హైస్కూల్ విద్యార్థులు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతుందని, ఈ క్యాంప్‌లో పిల్లలతో కథల పుస్తకాలు చదవడం, కథలు చెప్పించడం, చెస్, డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్ లాంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లైబ్రేరియన్ తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించి సమ్మర్ క్యాంప్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమ్మర్ క్యాంప్ ప్రయోజనాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు కలికెట్ రవీంద్ర వివరించారు.

చిన్నారులకు ఎంఎల్ఎ ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ట్రస్ట్ ద్వారా ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కొత్తూరు పంచాయతీ పరిధిలోని అరుగురు చిన్నారులకు రూ.20 వేల చొప్పున 1 లక్ష 20 వేల రూపాయలు నగదును వారికి 18 సంవత్సరాలు నిండేంత వరకు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, కొత్తూరు నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం పెద్ద పట్టపాలెం గ్రామంలో శుక్రవారం "గడప గడపకు మన ప్రభుత్వం" 115వ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, కావలి నియోజకవర్గ పరిశీలకులు కరిరి బాబురావు, స్థానిక సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోఫాతో ముస్లిముల్లో ఆనందం

ప్రజాశక్తి-ఉదయగిరి

వైఎస్ఆర్ షాదీ తోఫా జగనన్న కానుక ముస్లిం మైనారిటీ వర్గాల పేద ఆడపిల్లల కుటుంబాలకు ఆనందం నింపుతుందని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాళి ఎస్దాని, ఉపసర్పంచ్ ముర్తుజా పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ముస్లిముల ఆడపిల్లల తల్లిదండ్రుల ఖాతాలలో లక్ష రూపాయలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వేయడంతో ముస్లిం కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రూ.50వేలు ఉంటే పథకాన్ని ఏకంగా లక్ష రూపాయలు జగన్మోహన్ రెడ్డి చేసి ముస్లిముల్లో ఉన్న ప్రేమకు నిదర్శనమని తెలిపారు. గతంలో జన్మభూమి కమిటీల ముద్ర దళారుల ప్రమేయం లేకుండా గ్రామ,వార్డు ధరఖాస్తు చేసుకున్న అందరూ లబ్ధి పొందవచ్చన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- డివిజన్ స్థాయిలో ఆరోగ్య సిబ్బందితో డిఎం అండ్ హెచ్ ఒ సమీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్



మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ పెంచలయ్య

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా గ్రామీణులకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలని అయితే కొందరు నిర్లక్ష్యం వహిస్తున్నారని అలా నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేయక తప్పదని ఫ్యామిలీ డాక్టర్ పథకం జిల్లా ఇన్‌ఛార్జి దయాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని డివిజన్ స్థాయి మండలాల పిహెచ్‌సి డాక్టర్లు సిబ్బంది ఎఎన్ఎంలు, సూపర్వైజర్లతో డిఎంఅండ్‌హెచ్ఒ ఎం.పెంచలయ్యతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ముందుగా మండలాల పిహెచ్‌సి డాక్టర్లతో వారి విధుల గురించి తెలుసుకొని నమోదు చేస్తున్న రికార్డులను తీసుకొని కావాలని కోరారు అనంతసాగరం పిహెచ్‌సి డాక్టర్‌తో పాటు సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న విషయం ఏ ఒక్క రికార్డు సక్రమంగా నమోదు చేయకపోయిన విషయాన్ని గుర్తించిన ఆయన వారిపై మండిపడ్డారు. లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ ప్రభుత్వం నిర్ధేశించిన ఆరోగ్య పథకాలను నిర్లక్ష్యంతో తుంగలో తొక్కుతున్నారని ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వహిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చిన పట్టించుకునే పరిస్థితిలో లేరని సస్పెండ్ చేయక తప్పదన్నారు. గతంలో పోలిస్తే పిహెచ్‌సి కేంద్రాల సంఖ్య పెరిగిందని, దీంతో ఆయన పిహెచ్‌సిల పరిధిలో జనాభా సైతం తగ్గే విధుల్లో ఒత్తిడి లేకుండా ఇంకా నిర్లక్ష్యంగా ఎలా వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అలాగే ఎఎస్‌పేట పిహెచ్‌సి సిబ్బంది సైతం విధులపై జాగ్రత్తగా నిర్లక్ష్యంగా ఉండడం ఏ ఒక్క రికార్డు పూర్తిస్థాయిలో నమోదు చేయకపోవడం ఎన్‌సిడి సర్వే ఏడాదిన్నర క్రితమే మొదలుపెట్టిన దాని వివరాలు అందించకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తామన్నారు. డాక్టర్ డిఎం అండ్‌హెచ్ఒ డాక్టర్ ఎం పెంచలయ్య మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పది మండలాలు పిహెచ్‌సిల సిబ్బందికి ముందుగానే సమాచారం ఇచ్చి రికార్డుల డైరీ తీసుకుని రావాలని సూచించిన పట్టించుకోకుండా సమీక్షలకు రావడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మంచి ఫలితాలు సాధించడంలో మెరుగైన వైద్యసేవలు అందించడంలో మొదటి ఐదు స్థానాల్లో నెల్లూరు జిల్లా ఉందని అలాంటి మంచి పేరును చెడిపోకుండా పిహెచ్‌సిల సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక డాక్టర్‌తో పాటు సిబ్బంది 72 రకాల మందులు వారి వెంట తీసుకొని ముఖ్యమైన పరీక్షలు సైతం నిర్వహిస్తూ వైద్య సేవలు అందించేలా ప్రోగ్రాం రూపొందించినట్లు తెలిపారు. రెండవసారి కాన్పులు అయ్యే వారికే కాన్పులు చేయాలని సూచించినట్లు అన్ని వసతులు ఉండటంతో అక్కడకు కాన్పులకు వచ్చేవారిని పంపాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలో ముగ్గురు స్టాఫ్‌నర్సులు నియమించినట్లు ఎంపిక చేసిన పిహెచ్‌సిలు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆత్మకూరు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటకృష్ణ, అన్ని మండలాల పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-ఉదయగిరి



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

మండల పరిధిలోని బిజ్జంపల్లి బిసి కాలనీలో గత పది రోజులుగా తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారని శుక్రవారం రైతు నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కాలనీలో ఉన్న బోర్లు చేడిపోవడంతో నీటి సమస్య తీవ్రమైందని రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో కొళాయి పథకంతో ప్రతి ఇంటికి కుళాయి ఇస్తామని హామీ ఇచ్చిన ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. రాత్రివేళ వీధి దీపాలు వెలగక అడవి ప్రాంతం కాలనీకి సమీపాన ఉన్నందున అడవి జంతువులు పాములు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయని రాత్రులు బిక్కుబిక్కుమని నిద్రలేని రాత్రులు గడుపుతున్నామన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యలను తక్షణమే తీర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, మహిళలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

బుద్ధుడి విగ్రహానికి నివాళులు

ప్రజాశక్తి-కావలి



సమాజంలో బౌద్ధధర్మం, సర్వ మానవ సమానత్వాన్ని కాంక్షిస్తుందని సమతా శిఖరం గౌతమ బుద్ధాజీ అని డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుద్ధ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ పార్కులోని గౌతమ బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతి సందర్భంగా స్ఫూర్తి పొందారు. కార్యక్రమంలో రామ్ సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి, ప్రముఖ సామాజిక వేత్త ఎం.మాల కొండారెడ్డి, జలదంకి కొండయ్య, పురిని కోదండయ్య, చిరంజీవి రెడ్డి, పాల్గొని సమాజంలో గౌతమ బుద్ధుని బోధనలపై అవగాహన పెంచుకొని సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజలను సామాజిక న్యాయాన్ని, సామాజిక ధర్మాన్ని, అందజేసిన గౌతమ బుద్ధ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

వైసిపిలో 'బొమ్మిరెడ్డి' చేరిక

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్



సిఎం ఆధ్వర్యంలో వైసిపిలో చేరిన బొమ్మిరెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పాలన మెచ్చి వైసిపిలోకి మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి పార్టీలోకి చేరారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు బొమ్మిరెడ్డి సేవలు అందిస్తారని తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో ఎంఎల్ఎ ఆధ్వర్యంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డిలు వైసిపిలో చేరారని తెలిపారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి సేవలందించారని, 2019లో జరిగిన కొన్ని పరిణామాలతో ఆయన పార్టీని వీడినప్పటికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమాభివృద్ధి పాలనపై ఆకర్షితులై తిరిగి పార్టీలోకి వచ్చారని వివరించారు. ఆదేవిధంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డిలు పార్టీలో చేరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రంలో 175కు 175 స్థానాల్లో గెలుపొందేందుకు శక్తి వంచన లేకుండా అందరం సమిష్టిగా కృషి చేస్తామన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు



మాట్లాడుతున్న పిడి వెంకటరావు

మండలం లోని పొంగూరు బాటకర్ల కుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పిడి వెంకటరావు పరిశీలించారు. మండలంలో ఉపాది హామీ పథకం పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పిడి వెంకటరావు తెలిపారు. అలాగే కూలీలు పనిచేసే వద్ద సమయపాలన పాటిస్తూ ఉపాధి హామీ పనులు చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించలా ప్రణాళిక సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు రూ.272లు వేతనం పొందేలా రోజు వారి కొలతలు ఇచ్చి వాటి ప్రకారం పని చేయాలన్నారు. పని ప్రదేశంలో ఉదయం చల్లపొద్దు పని చేసుకోవాలని, ఎండ వేడిమి తట్టుకోవడానికి కూలీలు తలపాగా చుట్టుకొని పని చేయాలని సూచించారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచి నీరు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించినారు. ఎస్‌సిఎస్‌టి వికలాంగులకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. మండలంలో జాబు కార్డు లేని కుటుంబాలకు సత్వరం జాబుకార్డు ఇప్పించి ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఎపిఒ సునీల్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మద్యం వద్దని టిడిపి నిరసన

ప్రజాశక్తి-కావలి



నిరసన చేపడుతున్న నాయకులు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు సూచనలతో శుక్రవారం తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ల ఆధ్వర్యంలో కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మద్యం వద్దు - ఉద్యోగం ముద్దు సైకో పోవాలి - సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయిందన్నారు. వైసిపి పాలనలో ఏపీలో పెరిగిన నిరుద్యోగంపై ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. యువతే దేశానికి భవిష్యత్తు అయితే జగన్‌రెడ్డి వారికి సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. గతంలో 35 శాతంగా ఉన్న నిరుద్యోగుల సంఖ్య ప్రస్తుతం ఈ వైసిపి ప్రభుత్వంలో 73 శాతానికి పెరిగినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయన్నారు. "సైకో పాలన" వల్ల పెట్టుబడులు శూన్యమై, యువతకు శాపంగా మారిందన్నారు. వైసిపి పాలనలో మాదక ద్రవ్యాలకు యువత బానిసలవుతున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు హయాంలో రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షించే అయస్కాంతంలా ఉండేదన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం నుంచి పారిపోయేందుకు పరిశ్రమలు పోటీపడుతున్నాయన్నారు. పిల్లలకు మంచి విద్యను అందించి, మంచి భవిష్యత్తును ఇవ్వాలని తల్లిదండ్రులు తాపత్రయ పడుతుంటే, జగన్ రెడ్డి ప్రభుత్వంలో కష్టపడి డిగ్రీలు చదివినా ఉద్యోగాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. అంతేకాకుండా తమ పిల్లలు డ్రగ్స్‌కు బానిస కాకూడదనే భయం గుప్పెట్లో తల్లిదండ్రులు బతుకుతున్నారన్నారు. ప్రతిరోజు కొన్ని లక్షల టన్నుల గంజాయి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటుతుంటే వాటిని తరలించే వారిపై మాత్రం కేవలం 1775 కేసులు మాత్రమే పెట్టారన్నారు. దీన్నిబట్టి చూస్తే వైసిపి నాయకులు గంజా, మాఫియాకు ఏ విధంగా సహక రిస్తున్నారనేది స్పష్టంగా అర్థంఅవుతుందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగ, ఉపాధి కల్పన, పెట్టుబడులను ఆకర్షించడంలో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అప్పుల రాష్ట్రంగా మార్చడమే కాకుండా రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి పోయే విధంగా చేశాడన్నారు. రాబోయే రోజుల్లో యువత ఈ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని గద్దె దింపడం ఖాయమని, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పూడిపర్తి మురళికృష్ణ, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల శివకుమార్, కావలి రూరల్ మండలం తెలుగు యువత అధ్యక్షులు తాత హరిబాబు, ప్రధాన కార్యదర్శి పులి రమేష్ యాదవ్, బి శివ, అంబటి కిషోర్, నాయుడు, పరిశుద్ధరావు, నాసిన ప్రసాద్, శ్రీకాంత్, వినోద్, కోవూరు వెంకటనారాయణ, ఇనగంటి అనిల్ కుమార్, పసుపులేటి పద్మ, దాసరి మహేంద్ర, కత్తి అజయ్, ఉప్పాల శ్రీనివాసులు, బి.వేణు, మోడెగుంట శ్రీనివాసులు, మారుపూడి గోపి, చెరుకూరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మండలంలోని చెర్లోయడవల్లి సచివాలయంలో శుక్రవారం ఎంపిడిఒ సి.శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. వాలంటీర్లు హాజరు సక్రమంగా లేదని, వారు వారానికి 3రోజులు తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానంలో ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేయాలని సూచించారు. తదుపరి నాడు-నేడు కింద చెర్లో యడవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్మిస్తున్న బాత్ రూమ్ పనులను, రావుల కోల్లులో నిర్మిస్తున్న ఆదనపు తరగతుల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సంపూర్ణ, శాంతి, రూపేష్, జయచంద్ర, ఇంజనీరింగ్ సహాయకులు ఏడుకొండలు, ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ కూలి మహిళకు గాయాలు

- యాజమాన్యం నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

ప్రజాశక్తి-అల్లూరు

స్థానిక అల్లూ రు రామకృష్ణ జూనియర్ కళాశాల మిద్దెపై శుక్ర వారం వాటర్ ట్యాంక్ కూలి చిరు దుకాణం నడుపుతున్న పాల ప్రసన్న అనే మహిళ తీవ్ర అస్తవ్యస్థతకు గురైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ అల్లంపాటి విజయవర్ధన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు దశలో వాటర్ ట్యాంక్‌ను నిర్మించారని కొందరు తెలిపారు. ఇదిలా ఉండగా ఏడాది వ్యవధిలోనే వాటర్ ట్యాంక్ కూలిపోవడంతో కొంతమందిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. ఈ కళాశాలల దుర్మార్గాలపై ఎవరైనా ప్రశ్నిస్తే తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నారని ప్రశ్నిస్తే అంతే సంగతులని అంటున్నారు. నిత్యం ఈ దారిపై ప్రజలు సంచరిస్తున్న క్రమంలో పెనుప్రమాదం తప్పిందన్నారు. సెలవుల సమయంలో వాటర్‌ట్యాంక్ కూలడంతో విద్యార్థులు బతికి బట్టకట్టారని ఎవరూ లేని సమయంలో ఎలాంటి ఘటన చోటు చేసుకోలేదని వివరించారు. కొంతమంది సిబ్బంది చేతివాటం కారణంగా ఈ కళాశాల వ్యవహార శైలిపై అనేక విమర్శలు వెల్లువెతుతున్నాయి.

నాగులవరం సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం నాగులవరం సచివాలయాన్ని శుక్రవారం కావలి డిఎల్‌డిఒ అధికారిని కనకదుర్గ భవాని ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయంలోని రికార్డులను, నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని నాడు-నేడు పనుల కింద జరుగుతున్న పనులను పరిశీలించామన్నారు. సచివాలయంలో ఆధార్ కార్డుల అనుసంధానం గురించి సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆధార్ తప్పనిసరిగా ప్రతిఒక్కరూ కలిగి ఉండాలని, సచివాలయ సిబ్బందికి సూచించామని, గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఆధార్ కలిగి ఉండేలా వాలంటరీల ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులున్నారు.

అర్జీపై అధికారుల విచారణ

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా కలెక్టర్ హరి నారాయన్ ఆదేశాలతో స్పందన అర్జీపై జిల్లా అసిస్టెంట్ డ్వామా ఎపిడి, అదనపు మైనార్టీ వెల్ఫేర్ అధికారిని ఎ.నిర్మల దేవి విచారణ చేపట్టారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఇరువు వర్గాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులు నూతన కమిటీ ఏర్పాటు కోరగా వాటిపై చర్చి కమిటీ సభ్యుల నుండి అభ్యంతరాలు అడిగి తెలుసుకొన్నారు. ఒక కుటుంబం లాంటి చర్చిలో ఇలాంటి విభేదాలను సామ్రాజ్యంగా పరిష్కరించుకోవాలని విభేదాలకు తావివ్వకూడదన్నారు. రెండు వారాలలో అభ్యంతరంపై సంబంధిత డాక్యుమెంట్లు వివరాలను తహశీల్దార్‌కు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ ఫీల్డ్‌ఆఫీసర్ ఖాదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూముల్లో పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు



ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవెల్ కెనాల్ మూడవ రీచ్‌లో రైతులు కోల్పోతున్న భూములను తెలుగు గంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సువర్ణమ్మ శుక్రవారం పరిశీలించారు. రెండేళ్లలో భూములు కల్గిన రైతులు ఎవరైనా మృతి చెందిన ఎడలా కుటుంబంలోని భార్య లేదా వారసులకు భూపరిహారం అందుతుందని పేర్కొన్నారు. కొందరు రైతులు తహశీల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్ అడంగల్‌లో తమ భూములు తమ పేరు మీద ఉన్నాయని, తెలుగు గంగ కార్యాలయంలో ఒకరి భూములు మరొకరి పేరుతో ఉన్నాయని డిప్యూటీ కలెక్టర్‌ను అడుగగా ఎవరు మారుస్తారంటూ ఆమె రైతులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములకు సంబంధించిన ధ్రువపత్రాలను రైతుల వద్ద నుండి స్వీకరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విఆర్ఒ రైతులు ఉన్నారు.

ప్రజలకు అండగా టిడిపి : మాలేపాటి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

నాయకులకు, కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుందని కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. కావలి పట్టణ 1వ వార్డు మద్దూరుపాడులోని అడవి రాజుపాలెంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మద్దూరుపాడు హైవే వద్ద ఉన్న వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. తదుపరి అడవి రాజుపాలెంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్కడి వారి సమస్యలను తెలుసుకుంటూ, టిడిపి కరపత్రాలను ప్రతిఒక్కరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వార్డులోని సమస్యలను విచారించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా చేసిందేమీ లేదని, రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ రకరకాలుగా దోచుకోవటం సరిపోయిందన్నారు. కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి దీపాలు కూడా వేసిన పరిస్థితి లేదని తెలిపారు. గతంలో కరోనా సమయంలో క్వారంటైన్‌గా ఉపయోగించిన మద్దూరుపాడు వద్ద ఉన్న అపార్ట్మెంట్లను రెండు ఇళ్లకు రంగులు పూసి ఇవ్వడం ఎంతవరకు న్యాయమన్నారు. చేతనైతే నిజమైన లబ్ధిదారులకు అన్నిసౌకర్యాలు కల్పించి ఇవ్వాలని తెలియజేశారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, యూనిట్ ఇన్‌ఛార్జ్ కొండావెంకట్రావు, ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, వార్డు నాయకులు వెంకటేశ్వర్లు, పులిమిట్ల సుబ్రహ్మణ్యం, రాధమ్మ, నలమోతు శ్రీనివాసులు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.